'భద్రాద్రి' నాటకోత్సవాలు ప్రారంభం

భద్రాచలం, ఫిబ్రవరి 4: నాటక రంగాన్ని బతికించేందుకే భద్రాద్రి కళాభారతి ఏర్పడిందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సంస్థ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ అన్నారు. భద్రాద్రి కళాభారతి నాటకోత్సవాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలోని తాళ్లూరి భారతీదేవి కళావేదికలో ఆదివారం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. తెల్లం వెంకట్రావు, పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటికే ఎంతో మంది కళాకారులను ఈ సంస్థ పరిచయం చేసిందని, వారిలో అనేకమంది ఇప్పుడు మంచి పేరు తెచ్చుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవస్థానం వేద పండితులు హనుమత్ శాస్త్రిని నిర్వాహకులు సత్కరించారు. తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు తాళ్లూరి పంచాక్షరయ్య, తెలంగాణ ఉద్యమకారుడు తిప్పన సిద్ధులు, భద్రాచలం స్పెషల్ జైల్ సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ దత్తత కేసులో నలుగురిపై కేసు

మాట్లాడుతున్న పట్టణ సీఐ నాగరాజ్‌రెడ్డి

భద్రాచలం, ఫిబ్రవరి 4: ఇటీవల భద్రాచలం పట్టణంలో సంచలనం సృష్టించిన శిశువు మాయం ఘటనపై నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నాగరాజ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాలు.. 'అక్రమ దత్తత విషయమై సీడీపీఓ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు. ఏ1గా డాక్టర్ స్పందన, ఏ2గా గోపీనందన్ (మధ్యవర్తి), ఏ3-ఏ4గా ప్రవీణ్‌కుమార్-పల్లవి (దత్తత తీసుకున్నవారు) పేర్లను చేర్చారు. పోలీసుల ఆదేశంతో వీరంతా శిశువును తీసుకుని స్టేషన్‌కు వచ్చారు. ప్రస్తుతం సగం విచారణ మాత్రమే జరిగింది. పూర్తి విచారణ తరువాత నిందితులను అరెస్ట్ చేస్తారు.

శిశువు తల్లి జాజిత ఏమన్నారంటే..

విలేకరుల సమావేశంలో, శిశువు తల్లి జాజిత మాట్లాడారు. ఆమె ఇలా చెప్పారు. ''నేను హాస్పిటల్‌కు వెళ్లేటప్పటికి 26 వారాల గర్భంతో ఉన్నాను. భర్త లేడు. పాపను పెంచే స్థోమత నాకు లేదు. మా నాన్న పరిస్థితి కూడా అంతంత మాత్రమే. నాకు అబార్షన్ చేయాలని డాక్టర్ స్పందనను కోరాను. కడుపులో శిశువు ఆరోగ్యంగా ఉందని, డెలివరీ తరువాత పిల్లలు లేని వారికి ఇద్దామని అన్నారు. ఆగస్టు 12న నేను ప్రసవించాను. పాప చాలా బలహీనంగా పుట్టింది. ఆ బిడ్డను నా ఇష్ట ప్రకారమే వేరే వాళ్లకు ఇవ్వడం జరిగింది. మూడు, నాలుగు నెలల తర్వాత పాప బాగా వీక్ అయింది. నా ద్వారా పాపను ఐసీడీఎస్ అధికారులకు అప్పగించేందుకు ప్రయత్నించారు. కానీ, అప్పటికే ఐసీడీఎస్ అధికారులకు ఈ విషయం తెలిసింది. పాప వీక్‌గా ఉంది. బతకడం కష్టమనిని చెప్పారు. దీంతో, నేను మా వీధిలోని వారందరికీ, అంగన్‌వాడీ టీచర్‌కు.. పాప చనిపోయిందని చెప్పాను. వారు కూడా, పాప చనిపోయిన ట్లుగా రిజిస్టర్‌లో నమోదు చేసుకున్నారు. పాప బతకడం కష్టం. చాలా సీరియస్‌గా ఉంది. నా ఆర్థిక పరిస్థితి బాగా లేనందునే ఇదంతా జరిగింది''.

జయశంకర్ గ్రౌండ్‌లో రజాక్‌కు సన్మానం

చుంచుపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం వాకర్స్, క్రీడాకారులు ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ను సన్మానించారు. రుద్రంపూర్, గౌతంపూర్‌లో సింగరేణి సహకారంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా సువిశాలమైన ప్రదేశంలో రూపుదిద్దుకున్న జయశంకర్ స్టేడియం అభివృద్ధికి సహకరించినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, గోపాల్, గౌతమ్, రాజేశ్వరరావు, చిలక రాజయ్య, హానోక్ రాజు, బాబన్న, ఆరె నాగభూషణం, చంద్రయ్య, కొప్పుల కుమార్, రమణ, దిల్దార్ ఖాన్, శ్రీనివాస్, ప్రభాకర్, మల్లయ్య, శశిధర్ వంశీ, సత్యనారాయణ, డాక్టర్ రాము, వెంకటేశ్వర్లు, మల్లయ్య, సూర్యనారాయణ, మనోహర్, వాకర్స్ పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలి

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 4: సింగరేణి సంస్థలో మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లు ఐఎంఈలో మెడికల్ ఫిట్ అయి వీటీసీ కోసం నెలల తరబడి వేచి చూస్తున్నారని, యాజమాన్యం వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్‌రావు కోరారు. యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేసినప్పటికీ యాజమాన్యం నిమ్మకునీరెత్తినట్లు ఉందన్నారు. దిగిపోయిన కార్మికులు డిపెండెంట్లకు ఉద్యోగం రానందున ఆదాయం లేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వీరస్వామి, రాములు, సందెబోయిన శ్రీనివాస్, గట్టయ్య, హుమాయున్, మెంగెన్ రవి, మురాద్, అయిలయ్య పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం బలోపేతానికి కృషి చేద్దాం

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

చంద్రుగొండ, ఫిబ్రవరి 4: మున్నూరుకాపు సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘంలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని సంఘం బాధ్యులు అన్నారు. ఆదివారం చంద్రుగొండ గ్రామ శివారు ముత్యాలమ్మ ఆలయం వద్ద మున్నూరుకాపు గ్రామకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సంఘం బాధ్యులు మాట్లాడారు. తొలుత సంఘం పెద్దలను సన్మానించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వేధింపుల కేసు నమోదు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 4: భార్యను వేధింపులకు గురి చేస్తున్న భర్తపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. ఎస్సై శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రాల చెరువు గ్రామానికి చెందిన ఝాన్సీకి దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన మహేశ్‌తో 11 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలంగా మహేశ్ భార్యను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. భర్త వేధింపులు తట్టుకోలేక ఝాన్సీ వారం రోజుల క్రితం పుట్టింటికి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రామాలయంలో మాఘ మాసోత్సవాలు

భద్రాచలం: కల్యాణం జరిపిస్తున్న అర్చకులు, రామయ్య సన్నిధిలో అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో రామచంద్రమోహన్, దుమ్ముగూడెం: గోటితో వడ్లు ఒలుస్తున్న గ్రామస్తులు

భద్రాచలం, ఫిబ్రవరి 4: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో మాఘ మాసంలో జరాల్సిన ఉత్సవ వివరాలతో నివేదికను దేవస్థానం ఈఓ రమాదేవికి వైదిక కమిటీ అందించింది. అందులోని వివరాలు.. ఈ నెల 12న భక్త రామదాసు 391వ జయంతి సందర్భంగా వాగ్గేయ కారోత్సవాలను ఐదు రోజుల పాటు నిర్వహించాలి. 14న కుంభ సంక్రమణం, వసంత పంచమిని పురస్కరించుకుని స్వామివారికి రాత్రికి చుట్టు సేవ నిర్వహించాలి. పవళింపు సేవ రద్దు చేయాలి. 16న రథ సప్తమి, శుక్రవారం సందర్భంగా నూతన వస్త్ర సమర్పణ, రాత్రికి స్వామి వారికి వెండి రథ సేవ, చంద్ర ప్రభ వాహన సేవ, సంధ్యాహారతులు నిర్వహించాలి. 20న సర్వ ఏకాదశి సందర్భంగా రాత్రికి తిరువీధి సేవ, చుట్టు సేవ జరపాలి. పవళింపు సేవ రద్దు చేయాలి. 21న ఉదయం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరపాలి. 22న పుష్యమి నక్షత్రం సందర్భంగా రామయ్యకు పట్టాభిషేకం, సాయంత్రం సహస్ర కలశాభిషేకానికి అంకురార్పణ చేయాలి. 23న సహస్ర కలశావాహనం, అగ్ని ప్రతిష్ఠ, హవనం నిర్వహించాలి. 24న సహస్ర కలశాభిషేకం, హవనం, పూర్ణాహుతి, సాయంత్రం రంగనాథ స్వామి వారి వార్షిక కల్యాణం నిర్వహించాలి. 28న చిత్తానక్షత్రం సందర్భంగా యాగశాలలో సుదర్శన హోమం చేయాలి. మార్చి 1న శుక్రవారం సాయంత్రం సంధ్యా హారతులు ఇవ్వాలి. 6న సర్వ ఏకాదశి సందర్భంగా మధ్యాహ్నం 3.00 గంటలకు అంతరాలయంలో లక్ష కుంకుమార్చన చేయాలి.

జస్టిస్ భీమపాక నగేశ్‌కు మొక్క అందజేస్తున్న ఉపేందర్

విశేష భోగ నివేదన సమర్పించాలి. ఫిబ్రవరి 23, 24 తేదీల్లో సహస్ర కలశాభిషేకం జరగాలి. ఈ రెండు రోజుల్లో స్వామి వారికి నిత్య కల్యాణం రద్దు చేయాలి.

రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం, ఫిబ్రవరి 4: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం అంతరాలయంలోని మూలవరులకు అర్చకులు ఆదివారం 108 స్వర్ణ పుష్పాలతో అర్చన చేశారు. బేడా మండపంలో కల్యాణ మూర్తులకు నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రామయ్య సేవలో 'అన్నవరం' ఈవో

భద్రాచలం, ఫిబ్రవరి 4: భద్రాచలం సీతారామచంద్ర స్వామిని ఏపీలోని అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం ఈఓ రామచంద్రమోహన్ ఆదివారం దర్శించుకున్నారు. ధ్వజ స్థంభం వద్ద నమస్కరించుకుని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారమ్మ వారికి కోవెలలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం, ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. ఆయన గతంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈఓగా పనిచేశారు.

హైకోర్టు న్యాయమూర్తికి సత్కారం

భద్రాచలం, ఫిబ్రవరి 4: భద్రాచలం వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్‌ను స్థానిక ప్రత్యేక జైలు అధికారి జిడుగు ఉపేందర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సత్కరించారు. మొక్క అందజేశారు.

భద్రాద్రి రామయ్య కల్యాణానికి గోటి తలంబ్రాలు

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 4: భద్రాద్రిలో జరిగే రామయ్య కల్యాణానికి మండలంలోని రేగుబల్లి గ్రామానికి చెందిన భక్తులు గోటి తలంబ్రాలను సిద్ధం చేస్తున్నారు. ధర్మజాగరణ సమితి బాధ్యుడు సుబ్రహ్మణ్యం సహకారంతో వడ్లను గోటితో ఒలుస్తున్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 : కలెక్టరేట్‌లో ఈ నెల 5వ తేదీ సోమవారం ప్రజావాణి నిర్వహించనున్నామని, జిల్లాలోని అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, సమస్యలపై ఫిర్యాదులు అందజేసే ప్రజలు లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

28 నుంచి కట్టమైసమ్మ జాతర

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4: మండలంలోని నారాయణపురం గ్రామ శివారున ఉన్న కట్టమైసమ్మ అమ్మవారి జాతర ఈనెల 28 నుంచి మార్చి 3వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరకు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని, ఐదు రోజులుపాటు జరిగే జాతరకు భక్తులకు ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు.

ఆలయాల్లో భకుల పూజలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4: మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వినాయకపురంలోని శ్రీచిలకలగండి ముత్యాలమ్మ, నారాయణపురంలోని శ్రీకట్టమైసమ్మ, గోగులపూడిలోని గుబ్బలమంగమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

పాల్వంచ: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మణుగూరు టౌన్: మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వర్లు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 4: ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలను మణుగూరు ఏరియా సీ-టైప్ బ్రాంచి పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఏఎంవో నాగేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి వీరాస్వామి హాజరై మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కోటేశ్వర్, చైతన్యకృష్ణ, కె.శేషగిరిరావు, ప్రమీల, నాగేంద్ర, పి.శంకర్, శేషగిరిరావు, స్వరూపారాణి, డాక్టర్ శశిధర్, ఖాదర్, ఎండీ.యూసఫ్‌షరీఫ్, యాకూబ్‌షరీఫ్, సురేష్, ఖాన్, లెనిన్, నరేందర్, దండా రాధాకృష్ణ, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ పాఠశాల వార్షికోత్సవం

పాల్వంచ, ఫిబ్రవరి 4 : పాల్వంచ పట్టణంలోని నవ భారత్ పాఠశాల 44వ వార్షికోత్సవం స్థానిక నవనగర్‌లోని నవ కళాభారతిలో శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ ఇందిరారాణి, ప్రొఫెసర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్ జేఎన్‌టీయూ హైదరాబాద్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ఎంవీ శ్రీనివాస్‌రెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ కృష్ణ, నవభారత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో ఎమ్మెల్యే పాయం పర్యటన

కాలనీవాసుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, ఫిబ్రవరి 4: పారిశ్రామిక వాడ సారపాకలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు పలు సమస్యలు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఈవోకు సూచించారు. గాంధీనగర్‌కు చెందిన డయాలసిస్ పేషెంట్ కొప్పుల నాగేశ్వరరావును పరామర్శించి రూ.5వేలు అందజేశారు. ఈవో కంది మహేశ్, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మహమూద్‌ఖాన్, మోహన్‌రెడ్డి, తాళ్లూరి జగధీశ్వరరావు, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ ప్రసాద్, కనకమేడల హరిప్రసాద్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ములకలపల్లి, ఫిబ్రవరి 4: మండలంలోని పొగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సహకారంతో స్టడీ మెటీరియల్‌ను ఎంపీటీసీ మెహరమణి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను మంచిగా రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చదువుకు పేదరికం అడ్డుకారాదన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పుష్పాల చందర్‌రావు, పుష్పాల వెంకన్న, బండి కొమరయ్య, శనగపాటి సీతరాములు, పాలకుర్తి ప్రసాద్, పుష్పాల సాయి, పాలకుర్తి సుమిత్, నరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

దమ్మపేట, ఫిబ్రవరి 4: దమ్మపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరవుతారని, సర్పంచ్‌లను సమావేశంలో సత్కరిస్తామన్నారు.

దేశవ్యాప్త సమ్మె ప్రజానీకానికి దిక్సూచి కావాలి

మాట్లాడుతున్న ఏజే రమేశ్

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 4 : కేంద్ర కార్మికసంఘాల పిలుపు మేరకు ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె ప్రజానీకానికి దిక్సూచి కావాలని జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఏజే రమేశ్ అన్నారు. మంచికంటి భవన్‌లో జరిగిన సమావేశంలోఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానల వల్ల కార్మికులకు తీవ్రనష్టం కలిగిస్తుందని విమర్శించారు. 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ భారత్ బంద్‌లో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కే బ్రహ్మచారి, పద్మ, పిట్టల అర్జున్, నభీ, దొడ్డ రవి, సత్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

మాట్లాడుతున్న సింగరేణి ఏజీఎం శ్రీకాంత్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 : సమాజ శ్రేయస్సు కోసం ప్రతిఒక్కరూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఎస్‌సీబీ నగర్‌లోని న్యూ మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఎంఏ బాసిత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస సదస్సులో సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, బహుజన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు, డీజీఎం చంద్రమౌళి మాట్లాడారు. పూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని సూచించారు. క్రమశిక్షణ, వ్యక్తిగత ప్రదర్శన, విద్యాభ్యాసం, రాజ్యాంగంపై పూర్తి అవగాహన కలిగిఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తొలుత పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జినుగు బాలశౌరి, బుద్దిస్ట్ సొసైటీ నుంచి కమలారాణి, సుగుణారావు, మొక్కల రాజశేఖర్, నభీ సాహెబ్, బిక్కులాల్, శంకర్, రాజశేఖర్, సురేశ్, లక్ష్మి, శివ, పిచ్చయ్య పాల్గొన్నారు.

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు హతం

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో ఘటన

మృతిచెందిన మావోయిస్టు (ఫైల్)

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 4 : ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు, భద్రతాదళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందిన ఘటన ఆదివారం సుక్మా జిల్లాలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కొంట ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమిటీ సభ్యులు(ఏసీఎం) సోధీ గజేంద్ర, పోడియం హద్మా, ఎల్ఓఎస్ కమాండర్ దుర్రో కోసీల నేతృత్వంలో సుమారు 20 మంది మావోయిస్టులు సమావేశమయ్యారని పోలీస్ అధికారులకు సమాచారం అందింది. దీంతో డీఆర్‌జీ బలగాలు, బస్తర్ ఫైటర్స్, సీఆర్‌పీఎఫ్ 219వ బెటాలియన్ బృందాల సంయుక్త ఆధ్వర్యంలో గాలింపులు చేపట్టారు. ఈ నేపథ్యంలో నాగారం-పంతభెజ్జి అటవీప్రాంతంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపై కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగారు. కాసేపటికి జవాన్ల ధాటికి తాళలేక మావోస్టులు కాల్పులు జరుపుతూనే పారిపోయారు. ఇరువర్గాల మధ్య సుమారు 20 నిమిషాలపాటు భీకరపోరు జరిగింది. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని సీజ్ చేసి తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చేపట్టారు. ఈక్రమంలో ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు మృతదేహంతోపాటు, ఆయుధ, వస్తు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 4: మండల పరిధిలోని మోరంపల్లి బంజర్‌లో ఇటీవల నిర్వహించిన బంజర్ ప్రీమియం లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దేహధారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో భూక్యా దివ్యశ్రీ, కైపు లక్ష్మినారాయణరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, బాదం రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్డింగ్, టైర్ పంచర్ వర్క్స్ కమిటీ ఎన్నిక

వెల్డింగ్, టైర్ పంచర్స్ వర్క్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

టేకులపల్లి, ఫిబ్రవరి 4: మండల వెల్డింగ్, టైర్ పంచర్స్ వర్క్స్ అసోసియేషన్ కమిటీని ఆదివారం టేకులపల్లిలో జరిగిన సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా లింగాల రాంబాబు, ఉపాధ్యక్షుడిగా అమీర్, ప్రధాన కార్యదర్శులుగా అంబాల బాలయ్య, కన్నెబోయిన కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.

పోడు రైతులకు సంపూర్ణ హక్కులు ఇవ్వాలి

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 4: పోడు రైతులకు సంపూర్ణ హక్కులు ఇవ్వాలని అదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో ఆదివారం పోడు రైతుల సమావేశంలో మాట్లాడారు. ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకీడి కృష్ణ, నాయకులు కుంజ కృష్ణ, చాపల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 4 : మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై పాల్వంచ రూరల్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోడి పుంజులవాగు గ్రామంలో తేజావత్ సురేశ్, పద్మ దంపతులు నివసిస్తున్నారు. పద్మకు బంధువైన భూక్యా రవి శనివారం రాత్రి వంటగదిలో పద్మ ఉండగా రవి ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు ఆదివారం రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందేల స్థావరంప